సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 14 సెప్టెంబరు 2024 | పేజీలు 8

జిల్లా అభివృద్ధికి వంద రోజుల లక్ష్యం

# ఖచ్చితంగా సాధించాలి

- ప్రతి వారం లక్ష్య సాధనపై సమీక్షిస్తా
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


పోస్టర్‌ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,అధికారులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధికి సంబంధించి వంద రోజుల లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వంద రోజులు లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో

మిగతా 2లో

వైభవంగా కొనసాగుతున్న

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- పాత్రికేయ గణపతికి ప్రముఖుల పూజలు
- రేపు వినాయక నిమజ్జనం


63అడుగుల మట్టి వినాయకుడు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నగరంలోని వాడవాడలా కొలువుతీరిన గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయం వద్ద పాత్రికేయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి శుక్రవారం పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, కర్నూలు

మిగతా 2లో



కర్నూలు నగర శివార్లలో నిర్మించిన క్లస్టర్ యూనివర్సిటీలో 2021 నుంచి 2024 వరకు జరిగిన ఆర్థిక, భవన నిర్మాణంలో నాణ్యతలపై భారీ ఎత్తున వచ్చిన ఫిర్యాదుల నేప థ్యంలో నాటి అక్రమాలపై విచారణ నిర్వహించేందుకు సిఐడి సిద్ధమవుతోందని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది. క్లస్టర్ యూనివర్సిటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై స్వయానా నాటి ఆర్థిక మంత్రిగా పని చేసిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పూర్తి వివరాలతో మంత్రి నారా లోకేష్‌కు ఆగస్టు మొదటి వారంలో లేఖ రాస్తూ పూర్తి స్థాయి విచారణ నిర్వహించి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో లోకేష్ సూచన మేరకు అధికారులు విచారణ నిర్వహించి ప్రాథమిక నివేదిక సమర్పించారని సమాచారం. త్వరలోనే ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి సిఐడి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

క్లస్టర్ యూనివర్సిటీ అక్రమాల పై

# సిఐడి దర్యాప్తు..?

- మాజీ మంత్రి బుగ్గన పాత్రపై ఫిర్యాదులు
- మంత్రి లోకేష్‌కు లేఖ రాసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల
- విచారణకు సిద్ధమవుతున్న పోలీసు అధికారులు




ఉల్లి రైతును

# ముంచిన వర్షం

- పొలాల్లోనే నిలిచిపోయిన ఉల్లిపంట
- వర్షం నిలిచి మూడు రోజులు అయిన ఆరని ఉల్లి పంట
- రైతుల కంట కన్నీరు
- ఉల్లి రైతుల పంటలను అధికారులు పరిశీలించాలి
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి



వర్షంకు తడిసి ఉల్లిని ఆరబోస్తున్న రైతు

ఆళ్లగడ్డలో ప్రబలిన అతిసార

# ముగ్గురు మృతి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలో అతిసార వ్యాధి కోరలు చాచడంతో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారు. స్థానిక ఆళ్లగడ్డలోని అభ్యుదయ కాలనీలో వాంతులు విరోచనాలతో చంద్ర (51)బాబు (70), చాంద్ వెతికి చెందిన చాంద్ బి (70) అనే మహిళ మృతి చెందారు. మరో 50 మందికి పైగా అస్వస్థతకు గురికావడంతో అర్బన్ హెల్త్ సెంటర్‌కు తరలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

మిగతా 2లో


అర్బన్ హెల్త్ సెంటర్‌లో బాధితులకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది


విద్యుత్ స్తంభానికి కట్టేసి కొడుతున్న దృశ్యం

# దళిత మహిళపై అగ్రవర్ణాలు దాడి

- విద్యుత్ స్తంభానికి కట్టేసి దళిత మహిళ పై దాడి
- ఇంటి నుండి లాక్కొచ్చి విద్యుత్ స్తంభానికి కట్టేసి చితకబాదారు..
- గ్రామంలోకి రాకూడదని హుకుం జారీ..

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** కొడుకు కులాంతర వివాహం చేసుకున్నాడనే కుట్రతో దళిత మహిళ గోవిందమ్మను అగ్రవర్ణాలు స్తంభానికి కట్టేసి దాడి చేసిన సంఘటన కర్నూలు జిల్లా, పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.

మిగతా 8లో

# జిల్లా అభివృద్ధికి వంద రోజుల లక్ష్యం ఖచ్చితంగా సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో వంద రోజుల లక్ష్యాలను ఎంతవరకు సాధించారో పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల లక్ష్య సాధనపై ప్రతి వారం మండల వారీగా సమీక్షిస్తామని, ఆ మేరకు జిల్లా అధికారులు ఆయా మండలాల్లో పురోగతిపై కచ్చితమైన విశ్లేషణతో సిద్ధంగా ఉండాలని సూచించారు.వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా సాయిల్ హెల్త్ కార్డులు, ఈ-పంట, సీసీఆర్ కార్డ్స్ జారీ కి సంబంధించి లక్ష్యాల సాధన లో మంచి పురోగతి చూపారని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధి కారిని అభినందించారు.వివిధ శాఖల సమీక్షలో భాగంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.. తగినంత స్థలం ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కూరగాయలు, ఆకుకూరల పెంపకంతో న్యూట్రి గార్డెన్స్, కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వీటి ఏర్పాటు ద్వారా మధ్యాహ్న భోజనానికి కూరగాయలు, ఆకుకూరలను వినియోగించడంతో పాటు విద్యార్థులకు కూడా చెట్ల పెంపకంపై అవగాహన కలుగుతుందని సూచించారు. సెరికల్చర్‌కు సంబంధించి వంద రోజుల్లో లక్ష్యాల కేటాయింపులో స్పష్టత లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..మత్స్య శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 3 ట్యాంకుల్లో విత్తన చేపపిల్లల పెంపకంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..పశు సంవర్ధక శాఖకు గోకులం షెడ్ల నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన లబ్దిదారులను గుర్తించి, గ్రౌండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**జీవనోపాధుల కల్పనపై దృష్టి పెట్టండి :** పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణకు వీలుగా జీవనోపాధుల కల్పనపై దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో మార్కెటింగ్, ఏపిఎంఐపి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు కమిటీగా ఏర్పడి వలసలు ఉన్న మండలాల్లో తిరిగి ఏ విధంగా జీవనోపాధులను కల్పించగలమని గ్రామాల వారీగా ఒక కార్యాచరణ ప్రణాళికతో రావాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓలు ఈ కమిటీకి చైర్మన్లు గా ఉండి, ఆయా డివిజన్లలో అమలు చేసే విధంగా రెండు మూడు నెలల లోపు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు వివిధ ప్రభుత్వ పథకాలను, సిఎస్సార్ నిధులను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. టమోటా రైతులపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.. జిల్లాలో పండించే పంటల మార్కెటింగ్ కోసం అధ్యయనం చేయాలని సబ్ కలెక్టర్, ఆర్డీఓలను అదేశించారు. పెద్ద వ్యాపార సంస్థలైన డిమార్ట్, జ్యోతి మాల్, రిలయన్స్ తదితర సంస్థలతో సమావేశం నిర్వహించి రైతులు పండించే పంటలను మార్కెటింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు..తద్వారా రైతులకు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుందన్నారు.ముందుగా మండలానికి ఒక్కటి చొప్పున పైలట్ ప్రాజెక్టును అమలు చేయాలని సూచించారు.. ఇందుకు సంబంధించి ఒక వెబ్సైట్ ను కూడా రూపొందించి కొనుగోలు దారులకు టైఅప్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**మున్సిపాలిటీల్లో నగరవనం, నగరవాటికలు ఏర్పాటు చేయండి :** కేంద్ర ప్రభుత్వ నగర వన యోజన పథకం ద్వారా మునిసిపాలిటీ లో నగరవనం, నగరవాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారిని ఆదేశించారు.నగరవాటికల ఏర్పాటుకు ఒకటి నుండి ఐదు హెక్టార్ల భూమి అవసరం అవుతుందని, ప్రతి హెక్టేర్కు రూ.4 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చే అవకాశం ఉన్నందున మునిసిపాలిటీల్లో మంచి పార్కులు ఏర్పాటు చేసేందుకు సబ్ కలెక్టర్, ఆర్డీఓలు,మునిసిపల్ కమిషనర్లు మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు జగన్నాథ గట్టు, ఆదోని, ఎమ్మిగనూరులలో టిడ్కో ఇళ్ల వద్ద ఖాళీగా ఉన్న స్థలాల్లో నగరవాటికలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టిడ్కో ఎస్ ఈ, జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు.టిడ్కో ఇళ్లకు తగిన వసతులు కల్పించి లబ్దిదారులు ఇళ్లలో చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని టిడ్కో ఎస్ ఈ, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీఓ, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు నీటిని నింపుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు.విద్యా శాఖకు సంబంధించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తనిఖీలు ముమ్మరంగా చేయాలని, అన్ని పాఠశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్స్ ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అవసరమైన చోట నూతన ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ గురుకులాల ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ వెల్ఫేర్ శాఖల అధికారులను ఆదేశించారు.వచ్చే విద్యా సంవత్సరంలో హాస్టళ్లలో సీట్లకు సంబంధించి ఎలాంటి లోటు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐసీఐసీఐ లాంటి సంస్థల నుండి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా హాస్టళ్ళలో టాయిలెట్లను ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.స్కిల్ డెవల ప్మెంట్, ఉపాధి కల్పనకు సంబంధించి ఒక వెబ్సైట్ తయారు చేయాలని, రాష్ట్రంలో ఏ సంస్థలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, ఆ వెబ్సైట్ లో కనపడేలా లింక్స్, వివరాలను పొందుపరిచేలా రూపొం దించాలని, కలెక్టర్ జిల్లా ఉపాధికల్పన శాఖ అధికారికి సూచించారు. ఏర్పాటు చేయాలన్నారు. ఈ వెబ్సైట్‌లో రిజిస్టర్ అయిన వారికి ఉద్యోగాలకు సంబంధించి ఖాళీలు ఉన్నపుడు ఒక ఎస్ఎంఎస్ /వాట్సాప్ రూపంలో వారికి సందేశం వెళ్లేలా వెబ్సైట్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అలి మ్కో సంస్థతో మాట్లాడి మెగా మేళాలు నిర్వహించి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, ఇతర పరికరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంక్షేమానికి సంబంధించి రక్తహీనత శాతాన్ని నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా బాపట్ల జిల్లాలో ఉండగా తాము అమలు చేసిన పద్ధతిని పాటించాలని డిఎంహెచ్వో, ఐసిడిఎస్ పిడి లను కలెక్టర్ ఆదేశించారు.. వచ్చే నెల కూడా పెన్షన్ల పంపిణీలో జిల్లా ముందుండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ పిడిని ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాలన్నీ అక్టోబర్ 2 నాటికి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అంతటా ఒకే విధంగా రోజుకొక కార్యక్రమం జరిగే విధంగా షెడ్యూల్‌ను రూపొందించాలని కలెక్టర్ డీపీవో ను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయా ల్లోనూ, పాఠశాలల్లోనూ, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ లోనూ ఖాళీగా ఉన్న స్థలంలో ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ సూచించారు.. రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డు రూముల వద్ద సీసీటీవీలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇసుక రీచ్‌ల వద్ద సీసీటీవీలు, పోలీస్ పికెటింగ్, అన్ని శాఖల అధికారులతో పాటు ఇన్చార్జ్ అధికారి తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు..ఆర్డీవో ఇసుకరీచులను తరచు గా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇంఛార్జి డిఆర్ఓ చిరంజీవి,, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ప్రబలిన అతిసార ..ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)



మృతి చెందిన వారి (ఫైల్‌ఫోటో)



మృతి చెందిన వారి (ఫైల్‌ఫోటో)

వెంటనే అప్రమత్తమై అభ్యుదయ కాలనీలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. సద్దాం కాలనీ, దొమ్మర కాలనీ, అభ్యుదయ కాలనీలలో కూడాఅతిసార ప్రబలింది. అతి సార వ్యాధి గ్రస్తులతో ఆళ్లగడ్డ అర్బన్ ఆసుపత్రి రోగులతో నిండిపోయింది.ఈ విషయమై అర్బన్ హెల్త్ సెంటర్ మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో అతి సార వ్యాధి నివా రణకు చర్యలు తీసుకోవడం జరిగిందని మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా మృతి చెందిన వారు గణేష్ నిమజ్జనం రోజున చేతులు కడుక్కోకుండా రంగులు అంటించుకొని ప్రసాదాలు తినడం వల్ల వాంతులు విరోచనాలకు గురైనట్లు తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చి వడగట్టిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఆహార పదార్థాలు కూడా వేడిగా ఉన్నప్పుడు భుజించాలని బయట పదార్థాలు తినరాదని డాక్టర్ నరసింహ హెచ్చరించారు.

## రాజ్యసభ సభ్యుడిని కలిసిన సర్పంచ్‌లు



రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యతో దరగప్ప,సోమప్ప

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలంలోని ప్రసిద్ధ దేవరగట్టు క్షేత్రానికి నిధలను సమకూర్చాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను హైదరబాద్‌లోని మండలంలోని పలువురు సర్పంచ్‌లు దరగప్ప,సోమప్ప,సుధాకర్‌లు శుక్రవారం కలిశారు.దేవరగట్టులోని రూ.50 లక్షల కమిటి హాల్,రూ.15 లక్షల సీసీ రోడ్డును నిర్మాణానికి నిధులు మంజురు చేయాలని కోరారు.ఎందుకంటే ప్రసిద్ధ దేవాలయం కావడం వచ్చే నెలలో దసర ఉత్సవాలు జరుగుతాయని గుర్తు చేశారు.ఉత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని భక్తుల సౌకర్యార్థకంగా హాల్ ఎంతో అవసరమని చెప్పారు.సానుకూలంగా స్పందించిన ఆయన కచ్చితంగా నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## క్లస్టర్ యూనివర్సిటీ అక్రమాల పై సిఐడి దర్యాప్తు..?

**సూర్య ప్రతినిధి, కర్నూలు :**

కర్నూలు నగర శివారులోని జగన్నాథ గట్టుపై 50 ఎకరాల్లో వర్సిటీ భవనాల నిర్మాణం కోసం 2021లో కేంద్రం రూ.80.50 కోట్లు మంజూరు చేసింది. విశ్వవిద్యాలయ భవననిర్మాణ పనులు సొంతం చేసుకున్న కాంట్రాక్టం మాజీ మంత్రి బుగ్గన మద్దతుదారుడన్న ఫిర్యాదులు ఉన్నాయి. భవన నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలోనే 2023లో విశ్వవిద్యాలయ ఖాతా నుంచి రూ.46 కోట్లు మాయం అయ్యాయని రిజిస్ట్రార్ గుర్తిం చారు. దాంతో విషయం చర్చనీయాంశంగా మారడంతో దీనికి సంబంధించి ఎం.బుక్, రికార్డ్స్‌లో సంతకాలు పెట్టాలని సంబంధిత అధికారులు ఒత్తిడి తెచ్చినట్టు తెలిసింది. ఇందుకు క్లస్టర్ విశ్వవిద్యా లయ అధికారులు అంగీకరించకుండా భవన నిర్మాణంలో నాణ్యతా లోపాలతో పాటు సంతకం ఫోర్జరీ చేసి నిధులను దారి మళ్లించిన విషయం, తమపై సంతకాల కోసం చేసిన ఒత్తిడి మొత్తం వ్యవహారంపై అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. వర్సిటీ నిర్మాణాల్లో జరుగుతున్న అక్రమాలను బొత్స దృష్టికి తీసుకెళ్లడాన్ని జీర్ణించుకోలేని మాజీ మంత్రి బుగ్గన వీసీ సాయిగోపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారని చర్చించుకుంటున్నారు. అలాగే రిజిస్ట్రార్ శ్రీనివాసులు డిప్యుటేషన్‌ను రద్దుచేసి, ఎస్వీ వర్సిటీకి రీకాల్ చేయాలని ఆదేశించారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు విద్యార్థి సంఘాలతో రిజిస్ట్రార్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేయించారు. అయితే రిజిస్ట్రార్ డిప్యుటేషన్ రద్దుకు వీసీ అంగీకరించకపోవడంతో ఏడాదిగా వర్సిటీకి బడ్జెట్‌తో పాటు జీతాలు కూడా నిలిపివేయించారు. ఇలా అనేక రకాలుగా క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు అనేక రకాలుగా వేధింపులకు గురయ్యారని అధికారుల్లో చర్చ సాగింది. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కూడా విద్యాశాఖలో పని చేస్తున్న ఓ ఉన్నతాధికారి కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ అధికారులపై వేధింపులకు పాల్పడుతున్నారని తెలిసింది. నాటి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, నేటి ప్రభుత్వంలో అధికారి వేధింపులపై క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. తాజాగా డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లతో చర్చించి సిబిసిఐడి అధికారులతో పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని కోరినట్లు తెలిసింది. మొత్తం మీద కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ అవినీతి అక్రమాలపై ప్రభుత్వం విచారణ నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చిందని త్వరలోనే ఆదేశాలు వెలువడుతాయని భావిస్తున్నారు.

## వైభవంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. తుంగతీరాన ఏర్పాటు చేసిన 63అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని చూసేందుకు నగర ప్రజలు బారులు తీరుతున్నారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా చేస్తున్నారు. ఆదివారం నగరంలో కొలువుతీరిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.





# చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్.. బంగారం స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితుడు , రికవరీ చేసిన గొలుసు చూపిస్తున్న సి.ఐ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో 10రోజుల క్రితం బస్టాండు సమీపంలోని సప్తగిరి లాడ్జి వద్ద జరిగిన చోరీ కేసులో నిందితున్ని పోలీసులు అరెస్టు చేయడంతోపాటు బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారంనాడు స్థానిక సి.ఐ క్రిష్ణయ్య యాదవ్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సప్తగిరి లాడ్జి వద్ద 6వ తేదీన ఉదయాన్నే పార్వతమ్మ అనే మహిళ మెడలో నుంచి ఓ వ్యక్తి బంగారు గొలుసు , కమ్మలు లాక్కొని వెళ్లడం జరిగిందని వారి ఫిర్యాదు మేరకు క్రైమ్ పార్టీ , క్లూస్‌టీం,పోలీసులు కలిసి నిందితుని కోసం గాలించగా శుక్రవారం మధ్యాహ్నం 2:30నిముషాలకు అవుకుమెట్ట సమీపంలో మోటారు సైకిల్‌పై వస్తున్న అతన్ని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బందెల దానమయ్య, రామాపురం గ్రామం, అవుకు మండలానికి చెందిన వ్యక్తి ఇతను సప్తగిరి లాడ్జిలో అప్పుడప్పుడు ఉంటూ పథకం వేసినట్లు తెలుస్తోంది. 6వ తేదీ అదును చూసి మహిళ మెడలో గొలుసు కమ్మలు అపహరించాడని అతని నుండి బంగారపు గొలుసును రికవరీ చేశామని కమ్మలను అమ్మేసి అప్పులకు వాడుకున్నట్లుగా సి.ఐ క్రిష్ణయ్య యాదవ్ తెలిపారు. ఇతనికి భార్య చనిపోగా పిల్లలు ఉన్నారని అప్పులు , వ్యవసనాలు, తిరుగుళ్లు ఉండటంతో చోరీలకు అలవాటు పడ్డాడని వారు తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. అదే విధంగా ఈ కేసు దర్యాప్తు కోసం కృషి చేసిన కానిస్టేబుళ్లు నాగన్న, సుబ్బ రామక్రిష్ణ, ప్రదీప్, వెంకట ప్రసాద్‌లను ఆయన అభినందించారు.

# ఆల్‌బెండోజోల్ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయండి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆల్‌బెండోజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శివశంకరుడు తెలిపారు. శుక్రవారంనాడు బనగానపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో సిఆర్‌పి టీచర్లు ప్రసాదు, సుధాకర్‌లకు డాక్టర్ శివశంకరుడు ఆల్‌బెండోజోల్ మాత్రలను అందజేశారు. సెప్టెంబర్ 17వ తేదీన మంగళవారంనాడు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలకి ఈ మాత్రలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ నాగరాజు, ఎంపిహెచ్‌ఈవొ వెంకటేశ్వర్లు,



శివశంకరుడు, ఎం.ఎల్.హెచ్.పి రమేష్, ఎ.ఎన్.ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..

డాగ్ స్క్వాడ్ ను పిలిపించిన పోలీసులు..



మృతదేహన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ వెంకట రామయ్య, సిఐ శ్రీనివాస నాయక్‌లు

**చిప్పగిరి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామానికి చెందిన కారుమంచప్ప చిప్పగిరి సమీపంలో కౌలు పొలంలో అనుమానాస్పద స్థితిలో చెట్టుకు ఉరి వేసుకొని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం పొలంలో మరణించిన పనిముట్లను మరిచామని వాటిని తీసుకురమ్మని కుటుంబ సభ్యులు చెప్పగా పనిముట్లకు తీసుకురావడానికి వెళ్లిన కారుమంచప్ప రాత్రికి కూడా రాకపోవడంతో కుమారులు ప్రసాద్, శ్రీనివాసులు వెతకగా పొలంలో చెట్టుకు వేలాడుతున్న తండ్రిని చూసి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులుశుక్రవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని జగిలాల కోసం పై అధికారులకు తెలుపగా పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్య సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కర్నూల్ నుండి డాగ్ స్క్వాడ్ ను పిలిపించి ఆధారాలు సేకరణకు ప్రయత్నించారు. కారుమంచప్ప గ్రామంలో మంచి రైతుగా పేరు పొందారని తనకున్న పొలానికి తోడు ఇంకో 10 ఎకరాలు గుత్తకు సాగు చేసుకొని జీవనం చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.ఆలూరు సిఐ శ్రీనివాస నాయక్,ఎస్సై రమేష్ బాబు లు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని తెలిపారు.మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళులు





**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ కారుడు అరుణ తార కామ్రేడ్ సీతారాం ఏచూరికి సిపిఎం పార్టీ నాయకులు శుక్రవారం ఘన నివాళి అర్పించారు. మండల పరిధి లోని నన్నూరు గ్రామంలో గ్రామాల పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న మండల నాయకులు ఎస్ మధు సూదన్ సుధాకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం ఢిల్లీ గేమ్స్ హాస్పిటల్ లో తుదిశ్వాస వదిలారని 1952 ఆగస్టు 12వ తేదీన చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి 1974 నుండి విద్యార్థి దశలోనే ఉద్యమంలో పాల్గొని ఆల్ ఇండియా ఏ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకుడిగా 1975లో పార్టీ సభ్యత్వం తీసుకొని 1984లో కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికై 1995 నుండి పొలిట్ బ్యూరో సభ్యుడిగా 2005 2015 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారని చట్టసభల్లో అధికార పార్టీ యొక్క వైఫల్యాలను ఎండగాడుతూ కార్మిక కర్షక ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారం కొరకు కృషి చేసిన కార్యశీలుడు భారత రాజ్యాంగం లౌకికవాదం ప్రమాదంలో ఉన్నది కాపాడుకోవాల్సిన బాధ్యత లౌకికవాదులు అందరి పైన ఉన్నదని పోరాటం వైపు నడిపించిన పోరాట యోధుడు మతోన్మాద బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ నుండి దేశాన్ని కాపాడుకుందాం అంటూ అన్ని లౌకిక పార్టీలను ఏకం చేసి ఇండియా కూటమి ఏర్పరిచి బిజెపి ప్రభుత్వ గుండెల్లో దడ పుట్టించిన కార్యశీలుడు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా మార్క్స్ చూపినటువంటి మార్గాన్ని ముందుకు తీసుకపోవడంలో సీతారాం ఏచూరి పాత్ర మహెూన్నతమైనదని తన చివరి శ్వాస వరకు కమ్యూనిజంమం టూ ముందుకు సాగిన కమ్యూనిస్టు యోధుడుకి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శేఖర్ ఎల్లరాజు మాసుంభాష శ్రీరాములు ఈశ్వరయ్య జీవేశ్వరుడు సయ్యద్ హుస్సేన్ రాముడు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

# దేశ రాజకీయలకు ఏచూరి మృతి తీరని లోటు



సీతారామ ఏచూరి కి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి మృతి దేశరాజకీయాలకు తీరని లోటని కేవీపీఎస్‌జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, మండల శాఖ ఉపాధ్యక్ష డు దుండుఖాజా, యూటీఎఫ్ జిల్లా నాయకులు నరసింహులు, బాబు అన్నారు. శుక్రవారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. దేశరాజకీయాలలో మార ప్పును తీసుకువచ్చిన గొప్పనాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈరన్నగౌడ్, నాగేష్, మారేష్ రంగన్న పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తిలో విద్యుత్ కు అంతరాయం..

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ట్రాక్టర్ బోల్తా ..వ్యక్తి మృతి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వేంపేట గ్రామ సమీపంలో డాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఆదాము (40 )అనే వ్యక్తి వృత్తి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల మేరకు వెలుగోడు మండలంలోని మోత్కూరు గ్రామానికి చెందిన ఆదాం అనే వ్యక్తి ట్రాక్టర్ లో బిల్కు తరలిస్తుండగా వేంపెంట గ్రామ సమీపంలోని సుబ్బారెడ్డి పొలం వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది దీంతో అక్కడికి అక్కడే బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఇంటికి తరలించారు.ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో



ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదు మృతుడికి భార్య సావిత్రి ఓ అమ్మాయి ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు క్రింద పడి వ్యక్తి మృతి



బస్సు క్రింద పడి మృతి చెందిన గుర్రప్ప

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని పాండురంగస్వామి గుడి వద్ద ఉన్న మలుపు వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సు క్రింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కర్నూలు నుంచి ప్రొద్దుటూరుకు వెళ్తుండగా కోవెలకుంట్ల మలుపు వద్ద ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు క్రింద పడి అమడాల గ్రామానికి చెందిన గుర్రప్ప (42) అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ కేసులో కోవెలకుంట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లిఖార్జున తెలిపారు.

## కామ్రేడ్ సీతారాం మరణం కమ్యూనిజానికి తీరని లోటు .. సిఐటియు



**గడివేముల మేజర్ న్యూస్:** కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిజానికి దేశ రాజకీయాలకు తీరనిలోటని గడివేముల సిఐటియు ఆటో యూనియన్ నాయకులు సోమన్న ,బాలు అన్నారు.శుక్రవారంనాడు కామ్రేడ్స్ సీతారాం గారి ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీకి దేశ రాజకీయాలకు తీరని లోటని అలాగే ఆయన విద్యార్థి దశ నుండి ఎన్నో ఉద్యమాలు చేసి కార్మికులకు కర్షకులకు అండగా నిలబడ్డాడని రాష్ట్ర దేశ రాజకీయాల్లో ఎన్నో మార్పులు తీసుకొచ్చేలా నాయకులకు ఇతర పార్టీ వాళ్లు కూడా దేశాన్ని దేశంగా ఆయన నిలబడ్డారని వారన్నారు వారన్నారు ఈ కార్యక్రమంలో గోకర్ణ ఆర్య బాలు ఫోర్ వీలర్ ఆటో నాయకులు రామకృష్ణ నారాయణ హమాలి యూనియన్ నాయకులు చిన్నన్న ప్రతాపు చందు బాల్ చెల్లి మరియు ఆటో కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

# అభ్యుదయ కాలనీలో పర్యటించిన ఆర్డిఓ, మున్సిపల్ ఆర్జేడి

**అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలి**



అభ్యుదయ కాలనీ వాసులతో మాట్లాడుతున్న అధికారులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో అతిసారతో ముగ్గురు మరణించడం, పలువురు అతిసార బారిన పడిన నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం సబ్ కలెక్టర్ మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పి వి ఎస్ ఎస్ మూర్తిలు ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో పర్యటించారు. అతి సారతో మృత్యువాత పడ్డ కాలనీలను పర్యటించారు. అభ్యుదయ కాలనీ, చాందువీధి, దొమ్మర కాలనీ, సద్దాం కాలనీలలో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో వారు మాట్లాడారు. కాచి చల్లార్చి వడగట్టి నీటి మాత్రమే తాగాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను భుజించాలని, బయట తినుబండారాలను తినరాదని సూచించారు. అతి సార బారిన పడిన కాలనీలలోని త్రాగునీటిని పరీక్షల నిమిత్తం నమూనాలను సేకరించి పరిశోధనలకు పంపించడం జరుగుతుందని అధికారులు అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధి కారులు, సచివాలయం అధికారులు అతి సార పట్ల అప్రమత్తంగా ఉండాలని మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వీఆర్వో పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ సురేంద్ర రెడ్డి, కాలనీవాసులు ఆజాద్, సచివాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంద ర్భంగా ప్రిన్సిపల్ కరీ ముల్లా ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ శాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, డిఐఈఓ సునీత, ఉర్దూ కళాశాల ఇన్స్పెక్టర్ అస్మద్దీన్, టీడీపీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్, ఖలీల్, సోమశేఖరప్ప, కందుకూరి శ్రీరామమూర్తి, కౌన్సిల ర్ శ్యాంసుందర్‌లాల్, బాలచంద్రుడు, ఆంజాద్‌బాషా సిద్దిఖిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేలో పాల్గొనడంచాలా సంతోషంగా ఉందని బాలికలు అన్ని రంగాల లో రాణించాలంటే చదువు ముఖ్యమని కాబట్టి బాలికలు చదువుకోవాలన్నారు. బాగా చదువుకుని కళాశాఆలకు, తల్లి దండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అలాగే గతంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలో విద్యార్థులు తక్కువగా ఉన్న సమయంలో కరీముల్లా ప్రిన్సిపల్ అయిన తరువాత దానిని దాదాపు 120మంది విద్యార్థినులను చేర్పించడం జరిగిందన్నారు. ఇది అందరి సమిష్టి కృషి అన్నారు. రానున్న రోజుల్లో ఉర్దూ జూనియర్ కళాశాలకు సరైన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గాని ఎటువంటి సమస్య వచ్చిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఉర్దూ జూనియర్ కళాశాల అధ్యాపకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థినులు, లెక్చరర్స్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి ఫరూక్‌ను సన్మానిస్తున్న ఉర్దూ జూనియర్ కళాశాల అధ్యాపకులు

# వక్ఫ్‌బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింల నిరసన

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:**

వక్ఫ్‌బోర్డు సవరణ 2024 చట్టం వ్యతిరేకంగా శుక్రవారం హొళగుందలో ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర బిజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా ఇస్లాం ధర్మపు ధార్మిక భవనాలకు భగం వాటిల్లేలా తేవబోతున్న ప్రజాస్వామ్య విరోధ చట్టంకు బస్టాండ్‌లో నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యాక్రమం ఉద్దేశించి జామియ మసీదు పండితులు మౌలానా హాబిబుల్లా జమాయి బిజేపీ ప్రభుత్వంపై మండి పడ్డారు.వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యాక్రమంలో ముసీం కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




స్థానిక బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లీంలు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు అందజేత

**– ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత ఫరూక్‌కే దక్కింది**



విద్యార్థినులకు కంప్యూటర్లను అందజేస్తున్న మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత 20 రోజుల క్రితం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులకు కంప్యూటర్లు అందజేస్తామని హామీ ఇచ్చిన మంత్రి నేటి ఆ మాటను సాకారం చేశారు. ఉర్దూ అకాడమి ద్వారా కళాశాలకు ఐదు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. కళాశాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కంప్యూటర్ యుగంలో ప్రతి ఒక్కరు టెక్నాలజీని నేర్చుకోవాలని విద్యార్థులు ఈ కంప్యూటర్ యుగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా అవసరమయితే మరిన్ని కంప్యూటర్లకు కళాశాలకు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అనంతరం విద్యార్థినులు మంత్రి ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నులిపురుగులను నివారిద్దాం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** చిన్నారుల్లో నులిపురుగులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏఎన్ఎంలు, పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చిన్నారులు భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రలను అందరికీ అందజేయాలన్నారు.మెడికల్ ఆఫీసర్ రఘుశైలేష్, ఈవోఆర్డీ రవికిషక్షర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంను సద్వినియోగం చేసుకోండి



పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న సిడిపిఓ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగనవాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం అందిస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ తేజేశ్వరి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా చాగలమర్రి పట్టణం లోని పాతబస్టాండ్ వీధిలో గల13వఅంగన్‌వాడీ సెంటర్లో కార్యక్రమం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వుండే తృణ ధాన్యాలు ఉపయోగించే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, సిట్రస్ ఫ్రూట్స్ ఆహారంలో తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌సుశీల,హెల్త్ సూపర్వైజర్ రాంలింగారెడ్డి,జిఎంఎస్‌కే జగదీశ్వరి,ఏఎన్ఎం లీలావతి,అంగన్వాడి కార్యకర్తలు రెహనా,పద్మావతి, నాగమణి, సంజీవమ్మ, అనురా ధ,రజని,కళావతి,పద్మావతి,నాగలక్ష్మి,జ్యోతి లు పాల్గొన్నారు.

# కేశవరెడ్డి విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** శ్రీరామాలయ శతాబ్ది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీరాముల దేవాలయం వారు నిర్వహించిన వినాయక మట్టి విగ్రహ తయారీ, చిత్రలేఖనం పోటీలో నగరంలోని వెంకటరమణ కాలనీకి చెందిన విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారు. చిత్రలేఖం, మట్టి వినాయక విగ్రహ తయారీ పోటీల్లో హేమాంజలి, హర్షాన్విత, ధనుష్, నందమనోహర్, విశ్వమోక్షజ్ఞ, శ్రీరామ్‌గ్రీష్మ, వైష్ణవి, చాంద్‌బాష, శ్రావణి, సాయిహర్షిత్, యమునాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు వివిధ అంశాల్లో వారిలో దాగి ఉన్న సృజనాత్మకతనైపుణ్యాన్ని వెలికితీస్తున్నామన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం, మట్టి విగ్రహ తయారీలో బహుమతులు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**– గర్భిణీల నమోదులో వెనుకబడిన జిల్లా**



మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ఓ వెంకట రమణ

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** జిల్లాలో అధిక వర్షాల కారణంగా వాంతులు, విరేచనాలు ప్రబలే ఆస్కారం ఉందని అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ హెచ్ఓ డా. వెంకటరమణ ఆదేశించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందితో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంటు వ్యాధులు ప్రబలిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అదే సమాచారాన్ని జిల్లా కేంద్రానికి పంపాలన్నారు. డిపిఎంయు సునీత మాట్లాడుతూ గర్భిణీలను నమోదు చేయడంలో జిల్లా వెనుకబడిందన్నారు. గర్భిణీల నమోదులో తక్కువ శాతం నమోదు కాబడిన వారికి త్వరలో చార్జీ మెమో జారీ చేస్తామన్నారు. జిల్లా గణాంక అధికారి సుజాత మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్‌పై అవగాహన కల్పిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి నెల 1న జిల్లా కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. కాంతారావు నాయక్, డా. ప్రసన్న లక్ష్మి, డా. శ్రీజ, డా. నజాని తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం రూ.50వేలు అందజేత

**కల్లూరు, మేజర్‌న్యూస్:**



చెక్కును అందజేస్తున్న దృశ్యం

విజయవాడ వరద బాధితులను ఆదునేందుకు పాణ్యం మండలం కొణిదేడు గ్రామానికి చెందిన రాంపుల్లారెడ్డి రూ.50వేలు అందజేశారు. శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి స్వగృహంలో రాంపుల్లారెడ్డి ఆమెకు రూ.50వేలు ఇచ్చారు.

రాంపుల్లారెడ్డి అందించిన నగదును వరద బాధితులను ఆదుకునేందుకు వినియోగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. విరాళం అందజేసిన రాంపుల్లారెడ్డిని ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అభినందించారు.

# సిఎం సహాయనిధికి రూ.75 వేల చెక్

**జిల్లా కలెక్టర్ కు అందచేసిన సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** వరద బాధితులకు అండగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి కర్నూల్ నగరం లోని సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సీనియర్ అడ్వైజర్ డా.కె.కె.రావు, అడ్వైజర్ కెసిఎస్ రాయుడు, ప్రెసిడెంట్ రంగయ్య, సెక్రెటరీ శేషిరెడ్డి, ట్రెజరర్ స్వామి లు విరాళంగా రూ.75 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎంసహాయనిధికి చెక్కునుఅందజేసినవారిని అభినందించారు.

## విద్యా వ్యవస్థ బాగుంటేనే సమాజం అభివృద్ధి - బి.సి రాజారెడ్డి



**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** విద్యా వ్యవస్థ బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. శుక్రవారంనాడు కోవెలకుంట్ల పట్టణంలోని వాసవీ బొమ్మిడాల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్‌డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.సి రాజారెడ్డి హాజరయ్యారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ వేనుగోపాల్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వారి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బాగుంటేనే సమాజం అభి వృద్ధి చెందుతుందని విద్యా వ్యవస్థ సక్రమంగా లేకపోతే సమాజం భ్రష్టుపట్టే అవకాశం ఉందని విద్యార్థులు లోకజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. యువత ముఖ్యంగా స్కిల్ డెవెలప్‌మెంట్‌పై దృష్టి సారించి ఆయా రంగాల్లో రాణించాలని తెలిపారు. వాసవీ బొమ్మిడాల డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ వేణుగోపాల్‌తోపాటు అధ్యాపకులు ఎంతో తపన పడుతున్నారని ఆయన అభినందించారు. కళాశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కళా శాల సమస్యలను నా సోదరుడు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్య లను పరిష్కరిస్తానన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా భావించాలి



వీధులలోని పరసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ప్రజలు అందరు పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా బావించాలని పంచాయతీ కార్యదర్శి సతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు వీదిల్లో పరసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. కాలువలో నిండిన చెత్తను, ముళ్ల పొదలను ట్రాక్టర్, జేసీబీ లతో తొలగించారు. ఈసందర్బంగా సతీష్ మాట్లాడుతూ గ్రామంలో పం చాయతీ సిబ్బంది పారిశుధ్యపనులు చేపట్టాలని అందుకు గ్రామాల ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అంటు వ్యాదులు ప్రభల కుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అలాగే ఈ ఏడాది గ్రామ ప్రజలు ఇంటి పన్నులు, నీటి పన్ను, దుఖానాల లైసెన్సు పంచాయతీ కార్యాలయం కు చెల్లిం చాలని గ్రామస్థులను కోరారు. వందశాతం పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోశానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్బాషా,అనిల్,సుబాన్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు




మాట్లాడుతున్న సూపరింటెండెంట్ సి.ప్రభాకర్‌రెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆసుపత్రిలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలోని తన ఛాంబర్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని ఐదు ప్రాంతాల్లో ఐదు ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేశామన్నారు. రోగులకు ఏమైనా సమస్యలుంటే ఈ ఫిర్యాదు పెట్టెల ద్వారా తెలియజేయవచ్చన్నారు. రోగులను నుంచి ఎవరైనా డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. ఫిర్యాదుల పెట్టెల ద్వారా వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

## టెలికాం సలహా కమిటీ సభ్యులుగా కురువ రమేష్

**పాములపాడు ,మేజర్ న్యూస్ :**



నంద్యాల పార్లమెంట్ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ టెలికాం సలహా కమిటీ సభ్యులుగా పాములపాడు టిడిపి యువ నాయకుడు కురువ రమేష్ ఎన్నిక అవడం పట్ల మండల నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి కమిటీ సభ్యులుగా నియమించినందుకు ఎంపీ బైరెడ్డి శబరికి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నానికురువ రమేష్ అన్నారు.

# నేర ప్రవృత్తి పై అవగాహన కార్యక్రమం



**డోన్ రూరల్ ,మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలో రోటరీ క్లబ్ భవనంలో శుక్రవారం నేర ప్రవృత్తిపై పట్టణ సీఐ ఇంతియాజ్ భాష ప్రయివేట్ హాస్పటల్ యాజమాన్యాలకు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ సమాజంలో నేర ప్రవృత్తి పెరిగిపోయిందని ప్రతి ఒక్కరూ ప్రస్తుతం సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేస్బుక్, వాట్సాప్ నందు మెసేజ్ నందు ఎటువంటి సమాచారాన్ని స్వీకరించకూడదన్నారు. అనుమానం కలిగితే తక్షణం సైబర్‌క్రైమ్ పోలీసులకు సమాచారంఇవ్వాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులపై,సిబ్బందిపై ఇటీవల కాలంలో దాడులు జరుగుతున్నాయని అలాంటి సందర్భాల్లో మహిళా సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులకు,ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఆపద సమయంలో మహిళలు పోలీసులకు సమాచారం అందించేందుకు వారి వారి సెల్ నందు మెసేజ్ అలర్ట్ ఆప్ ను అప్లోడ్ చేసుకోవాలని అవగాహన కల్పించ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్లు సుంకన్న,రాజేంద్రప్రసాద్ రెడ్డి బాలచంద్రారెడ్డి, మాధవ కృష్ణ, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## హెబ్బటం గతుకుల రోడ్లకు మట్టిని వేయించిన ఆటోడ్రైవర్లు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద,ఢణాపురం ఆర్‌అండ్‌బి ప్రధాన రోడ్డుకు అడుగడుగునా గుంతలు పడి అధ్వాన్నంగా మారింది. గతుకులకు కనీసం మట్టినైనా వేసి పుణ్యం కట్టుకోండి మహాప్రభో అంటూ వాహనాచోధకులు,ప్రయాణికులు అధికారులను,పాలకులను మొరబెట్టుకున్నారు. రోడ్ల దుస్థితిపై చాలా సార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా ఎవ్వరు పట్టించుకోలేదు. చివరికి మొన్న రోడ్డు మార్గంలో టిప్పర్ ఇరుక్కుపోయింది. ఆదోనికి రాకపోకాలు సాగించడానికి ప్రధాన మార్గం కావడంతో అధికారులకు,పాలకులకు చెప్పేది వృధా అనుకుని హెబ్బటం గ్రామం సాయి ఆటో యూనియన్ వారు స్వచ్చేంధంగా స్వంత ఖర్చులను పెట్టుకుని హెబ్బటం,ఢణాపురం వరకు 13 కిలో మిటర్ల రోడ్డుకు పడిన పెద్ద పెద్ద గుంతలకు అక్కడక్కడ జేసిబితో రోడ్డు పక్కన మట్టిని తవ్వంచి గుంతలను పూడ్చారు. తాత్కలికంగా గుంతలను పూడ్చి వాహనాల రాకపోకాలకు సానుకూలం చేశారు. దింతో పలువురు ఆటోడ్రైవర్లను అభినందించారు. ఇప్పటికైనా అధికారులు,పాలకులు వెంటనే స్పందించి అధ్వాన్నంగా ఉన్న రోడ్డును మరమ్మత్తు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



జేసిపితో తవ్వించి గతుకులు రోడ్లకు మట్టిని వేయిస్తున్న ఆటోడ్రైవర్లు

## చిన్నారుల ఆరోగ్యమే అంగన్వాడీ స్కూల్‌ల ధ్యేయం

**పోషకాహార ప్రాధాన్యంపై పోషణ మాసోత్సవం**



ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు పోషణ మాసోత్సవంఉత్సవం పై అవగాహన

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో చిన్నారులకు పోషకాహారాన్ని అందించడమే అంగన్వాడీల ధ్యేయమని అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి,వేమారెడ్డి రేణుకదేవి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీనాథ్ ,డాక్టర్ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ ముఖ్యంగా చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే పరిమాణాల గురించి విద్యార్థులకు వివరించాడు. బాల్యంలోనే వివాహం చేయడం వల్ల తల్లి కావడం అనారోగ్యంతో శిశు మరణాలు జరగడం తల్లికి ఆరోగ్యంగా ఉండకపోవడం మరణాల సంభవిస్తున్నాయని అందుకే బాల్య వివాహాల నిరోధక చట్టం ని అమలులోకి తెచ్చారని ప్రతి గ్రామంలో చైల్డ్ మ్యారేజ్ కమిటి ఏర్పరిచి బాల్య వివాహ నిరూపిస్తున్నామని అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి, రేణుక అన్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు, గుడ్లు, బాలింతలు పిల్లలు తప్పక తీసుకోవాలని పోషక ఆహారంలో రక్తహీనత తదితర వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పోషకాహార విలువలతో కూడిన ఆహారాన్ని అందించి పిల్లల బరువును కూడా పెంపొందించేలా అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోఉత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. డాక్టర్ సుజాత విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ తగు సూచనలు ఇచ్చారు. అనంతరము విద్యార్థులకు రక్తహీనత, న్యూట్రిషన్,త్రాగునీరు,శానిటేషన్,పై క్విజ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సలీం భాషా హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడి సూపర్వైజర్, టీచర్లు, పాల్గొన్నారు.

# ఉల్లి రైతును ముంచిన వర్షం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**

గత పది రోజులుగా అడప దడప కురుస్తున్న వర్షం కారణంగా ఉల్లి రైతు కష్టాల్లో పడ్డాడు. పంట చేతికి అందే సమయంలో వర్షం ఎడతెపి లేకుండా పది రోజులుగా కురుస్తుం డటంతో ఉల్లి పంటకు మజ్జిగ తెలుగు సోకడంతో పంట నేలకు వాలిపోతుంది. దీంతో ఉల్లిగడ్డ కుల్లి పోతుందని రైతులు లబోదిబోమంటున్నారు. పంటను కొనేందుకు అదును రాక పోయినప్పటకి పంటను కోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. జోరు వర్షం కురుస్తుండటంతో పంటను కోసి పొలంలోనే వదిలివేస్తున్నారు. దీంతో వర్షంకు తడిసి కుళ్లిపోతుంది. వర్షం నిలిచి మూడు రోజులు అయినప్పటికి పొలంలోనే ఆరబోయాల్సి వస్తుందని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఉల్లిధర ఆశాజన కంగా ఉంది. అయితే అదును కాని ఉల్లిని మార్కెట్ కు తీసుకువెలి తే ధర పలకడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉల్లికి క్వింటం ధర రూ.3000 నుంచి రూ.3600వరకు పలుకుతుంది. ఎకరం కు పెట్టబడి దాదాపు రూ.90వేల పైగానే ఉంటుంది. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని రైతులు తెలుపుతున్నారు. ఎకరంకు 50 క్వింటాళ్లకు పై బడి రావడం లేదని రైతులు తెల్పుతున్నారు. అయితే ఆదును కాని ఉల్లిని మార్కెట్ కు తీసుకువెలితే పెట్టుబడిలో సగం కూడా చేతికి వచ్చే విధంగా లేదని రైతులు వాపోతున్నారు. ఎడతెరవ లేని వర్షం ఉల్లి రైతు పాలిటశాపంగా మారిందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఉల్లి రైతుల పంట పొలాలను అధికారులు పరివీలించేలా చర్యలు తీసబీపుకోవాలని అలాగే ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP FEBRUARY

(గత సంచిక తరువాయి....)

**43.** ఇటీవల, ఏ సంగీత విద్వాంసుడు లక్ష్మీనారాయణ అంతర్జాతీయఅవార్డుతో సత్కరించబడ్డాడు?
A. సంతోష్ నారాయణన్
B. ప్యారేలాల్ శర్మ
C. రెహమాన్ D. M. భట్

**44.** ప్రపంచ బ్యాంకు యొక్క 'లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ రిపోర్ట్ (2023)లో భారతదేశం ర్యాంక్ ఎంత?
A. 38వ B. 36వ
C. 35వ D. 39వ

**45.** ప్రతి సంవత్సరం ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
A. 10 ఫిబ్రవరి B. 9 ఫిబ్రవరి
C. 8 ఫిబ్రవరి D. 11 ఫిబ్రవరి

**46.** ఇటీవల వార్తల్లో కనిపించిన సునబేద వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
A. ఒడిషా B. బీహార్
C. తమిళనాడు D. కేరళ

**47.** ఇటీవల, వాతావరణ సూచనలను మెరుగు పరచడానికి మరియు వాతావరణ ప్రభావాలను అంచనా వేయడానికి భారతదేశానికి సంబంధించిన మొదటి ఎర్త్ సిస్టమ్ మోడల్‌ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
A. నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్కాస్టింగ్
B. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ?
C. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ
D. కొచ్చిన్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

**48.** ఇటీవల వార్తల్లో కనిపించే ఫాస్ట్ టెలిస్కోప్‌ని ఏ దేశం అభివృద్ధి చేసింది?
A. రష్యా B. USA
C. చైనా D. భారతదేశం

**49.** "రోడ్ టు ప్యారిస్ 2024: ఛాంపియనింగ్ క్లీన్ స్పోర్ట్స్ అండ్ యూనిటింగ్ ఫర్ యాంటీ డోపింగ్" కాన్ఫరెన్స్ ఇటీవల ఏ సంస్థచే నిర్వహించబడింది?
A. నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (NADA)
B. నేషనల్ ఫోరెన్సిక్స్ సైన్స్ యూనివర్సిటీ
C. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
D. భారతదేశంలో జాతీయ క్రీడా సమాఖ్యలు

**50.** సముద్రాలు మరియు వాతావరణాన్ని సర్వే చేయడానికి నాసా ఇటీవల ప్రయోగించిన ఉపగ్రహం పేరు ఏమిటి?
A. నక్షత్రాలు-1 B. రోసాట్
C. పేస్ D. ఆస్ట్రో

**51.** ఇటీవల వార్తల్లో కనిపించే నాజూల్ ల్యాండ్ ఏ రాష్ట్రంతో సంబంధం కలిగి ఉంది?
A. ఉత్తరాఖండ్ B. హిమాచల్ ప్రదేశ్
C. గుజరాత్ D. హర్యానా

**52.** వార్తల్లో కనిపించిన కవాల్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
A. మహారాష్ట్ర B. కర్ణాటక
C. తెలంగాణ D. కేరళ

**53.** ఇటీవల వార్తల్లో కనిపించే 'దక్షిణ్ భారత్ సాంస్కృతిక కేంద్రం' భారతదేశంలోని ఏ నగరంలో స్థాపించ బడింది?
A. హైదరాబాద్ B. చెన్నై
C. బెంగళూరు D. కొచ్చి

**54.** ఇటీవల, UPI చెల్లింపు వ్యవస్థ ఏ రెండు దేశాల్లో ప్రారంభించబడింది?
A. శ్రీలంక మరియు మారిషస్
B. ఆస్ట్రేలియా మరియు ఈజిప్ట్
C. చిలీ మరియు పెరూ
D. ఇరాన్ మరియు ఇజ్రాయెల్

**55.** ఇటీవల వార్తల్లో కనిపించిన 'అలాస్కాపాక్స్' అంటే ఏమిటి?
A. బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ B. వైరస్
C. ఫంగస్ D. హెల్మిన్త్స్

**56.** ఇటీవల వార్తల్లో చూసిన బ్రూమేషన్ అంటే ఏమిటి?
A. వెచ్చని నెలల్లో ఒక రకమైన సరీసృపాల నిద్రాణస్థితి
B. సాధారణంగా చల్లని నెలల్లో జరిగే సరీసృపాలలో నిద్రాణమైన కాలం?
C. వేట సమయంలో సరీసృపాలు చురుకుగా మరియు అప్రమత్తంగా ఉండే స్థితికి ఒక పదం
D. పర్యావరణ మార్పులకు అనుగుణంగా సరీసృపాలు తమ చర్మాన్ని తొలగించే ప్రక్రియ

**57.** ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న బోర్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
A. మహారాష్ట్ర B. గుజరాత్
C. రాజస్థాన్ D. కర్ణాటక

**58.** GROW నివేదిక మరియు పోర్టల్, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో ఏది ప్రారంభించ బడింది?
A. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
B. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్
C. నీతి ఆయోగ్
D. టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ



**59.** మధు బాబు పెన్షన్ యోజన ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రానికి సంబంధించినది?
A. ఒడిషా B. బీహార్
C. మిజోరం D. హర్యానా

**60.** గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్ ఫండ్ (GBFF) మొదటి కౌన్సిల్ సమావేశం ఎక్కడ జరిగింది?
A. యునైటెడ్ స్టేట్స్ B. యునైటెడ్ కింగ్‌డమ్
C. రష్యా D. భారతదేశం

**61.** ఇటీవల వార్తల్లో పేర్కొన్న 'ఇ-జాగృతి పోర్టల్' ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
A. వినియోగదారుల వివాద పరిష్కారాన్ని సులభతరం చేయడానికి
B. వ్యవసాయ పంటల గురించి అవగాహన కల్పించడం
C. చిన్న వ్యాపారాలకు రుణాలు అందించడానికి
D. మారుమూల ప్రాంతాలకు ఆరోగ్య సౌకర్యాలను అందించడం

**62.** ఇటీవల వార్తల్లో చూసిన 'కుస్కుటా డాడర్' అంటే ఏమిటి?
A. ఇన్వాసివ్ కలుపు B. చేప
C. వైరస్ D. స్పైడర్

**63.** ఇటీవల, వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్ 2024లో AI పవర్డ్ గవర్నమెంట్ సర్వీసెస్ కోసం 9వ GovTech బహుమతిని గెలుచుకున్న దేశం ఏది?
A. UAE B. భారతదేశం
C. ఖతార్ D. టర్కీ

**64.** కాజి నేము (సిట్రస్/నిమ్మకాయ)ని ఏ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర ఫలంగా ప్రకటించింది?
A. నాగాలాండ్ B. మణిపూర్
C. అస్సాం D. సిక్కిం

**65.** Nua-O స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్,ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రంతో అనుబంధించ బడింది?
A. గుజరాత్ B. ఆంధ్రప్రదేశ్
C. ఒడిషా D. బీహార్

**66.** ఇటీవల, యుపి ప్రభుత్వం విపత్తు నిర్వహణను మెరుగుపరచడానికి ఏ సంస్థతో కలిసి పనిచేసింది?
A. రూర్కీ B. కాన్పూర్
C. గౌహతి D. బాంబే

**67.** ఇటీవల, కింది ఏ రంగాల్లో గ్రీన్ హైడ్రోజన్‌ను ఉపయోగించేందుకు పైలట్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది?
A. ఉక్కు రంగం B. రవాణా రంగం
C. పారిశ్రామిక రంగం D. షిప్పింగ్ రంగం

**68.** ఇటీవల వార్తల్లో కనిపించిన కాస్సిని-హ్యూజెన్స్ మిషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
A. గ్రహశకలాల కూర్పును విశ్లేషించడం
B. బ్లాక్ హెూల్స్ గురించి అన్వేషించడం
C. శని యొక్క వాతావరణం మరియు చంద్రులను పరిశోధించడం
D. ఎక్సోప్లానెట్‌ల కోసం శోధిస్తోంది

**69.** పురావస్తు శాస్త్రవేత్తలు ఇటీవల ఏ రాష్ట్రంలో ఎనిమిదో శతాబ్దానికి చెందిన 'కొట్రవై శిల్పాన్ని' కనుగొన్నారు?
A. గుజరాత్ B. ఆంధ్రప్రదేశ్
C. తమిళనాడు D. కేరళ

**70.** Attemsostreptus leptoptilos, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో ఏ జాతికి చెందినది?
A. మిల్లిపేడ్ B. పాము
C. ఇన్వాసివ్ ప్లాంట్ D. చేప

**71.** ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న కన్హా టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
A. మధ్యప్రదేశ్ B. ఉత్తర ప్రదేశ్
C. కర్ణాటక D. ఒడిషా

**72.** 16వ వరల్డ్ సోషల్ ఫోరమ్ 2024 సమావేశం ఎక్కడ జరిగింది?
A. భూటాన్ B. న్యూఢిల్లీ
C. ఖాట్మండు D. బంగ్లాదేశ్

**73.** ముఖ్యమంత్రి కన్యా సుమంగళ యోజన, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రానికి చెందినది?
A. జార?ండ్ B. హర్యానా
C. రాజస్థాన్ D. ఉత్తర ప్రదేశ్

**74.** ఇటీవల, ఏ బ్యాంక్ బెస్ట్ టెక్నాలజీ బ్యాంక్ ఆఫ్ ది ఇయర్ అవార్డు టైటిల్‌ను కైవసం చేసుకుంది?
A. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
B. సౌత్ ఇండియన్ బ్యాంక్
C. బ్యాంక్
D. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

**75.** ఇటీవల, మధ్యప్రాచ్యంలో 'డ్రీమ్ ఆఫ్ ద డెసర్ట్' రైలును ఏ దేశం ప్రారంభిస్తోంది?
A. సౌదీ అరేబియా B. ఇరాక్
C. ఇరాన్ D. ఒమన్

**76.** ఇటీవల వార్తల్లో చూసిన పందారం భూమి ఏ రాష్ట్రం/యూటీలో ఉంది?
A. లక్షద్వీప్ B. తమిళనాడు
C. పుదుచ్చేరి D. ఆంధ్రప్రదేశ్

**77.** ఒడిషాలోని ఏ సరస్సులో ఇటీవల పరిశోధకులు కొత్త జాతి సముద్రపు యాంఫిపోడ్‌ను కనుగొన్నారు?
A. తంపారా సరస్సు
B. కంజియా సరస్సు
C. చిలికా సరస్సు?
D. సార్ సరస్సు

**78.** 11వ అంతర్జాతీయ పప్పెట్ ఫెస్టివల్ ఎక్కడ ప్రారంభించబడింది?
A. న్యూఢిల్లీ B. చండీగఢ్
C. భోపాల్ D. చెన్నై

**79.** ఓపెన్ సోర్స్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పంచుకోవడం కోసం భారతదేశం ఏ దేశంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?
A. కొలంబియా B. చిలీ
C. బ్రెజిల్ D. గయానా

**80.** గ్లోబల్ టూరిజం రెసిలెన్స్ డేగా ఏ రోజును జరుపుకుంటారు?
A. 17 ఫిబ్రవరి B. 18 ఫిబ్రవరి
C. 19 ఫిబ్రవరి D. 20 ఫిబ్రవరి

**81.** ఇటీవల వార్తల్లో కనిపించే మెల్‌ఘాట్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
A. గుజరాత్ B. మహారాష్ట్ర
C. కర్ణాటక D. కేరళ

**82.** ఇటీవల, ప్రపంచంలోని మొట్టమొదటి చెక్క ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి NASA మరియు ఏ దేశ అంతరిక్ష సంస్థ చేరాయి?
A. జపాన్ B. రష్యా
C. భారతదేశం D. UK

**83.** ఇటీవల వార్తల్లో కనిపించే సోమినసాయి పండుగ ఏ దేశానికి సంబంధించినది?
A. ఈజిప్ట్ B. వియత్నాం
C. జపాన్ D. చైనా

**84.** మొదటి 'చైల్డ్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్' ఎక్కడ ప్రారంభించబడింది?
A. మహారాష్ట్ర B. గుజరాత్
C. ఉత్తర ప్రదేశ D. ఒడిషా

**85.** ఇటీవల, సహకారాన్నిపెంపొందించడానికి ఏ దేశ పార్లమెంట్క్వాడ్ బిల్లును ఆమోదించింది?
A. యునైటెడ్ స్టేట్స్
B. భారతదేశం
C. ఆస్ట్రేలియా D. జపాన్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 43)B | 44)A | 45)A | 46)A | 47)B |
| 48)C | 49)A | 50)C | 51)A | 52)C |
| 53)A | 54)A | 55)B | 56)B | 57)A |
| 58)C | 59)A | 60)A | 61)A | 62)A |
| 63)B | 64)C | 65)C | 66)A | 67)B |
| 68)C | 69)C | 70)A | 71)A | 72)C |
| 73)D | 74)B | 75)A | 76)A | 77)C |
| 78)B | 79)A | 80)A | | |
| 81)B | 82)A | 83)C | | |
| 84)A | 85)A | | | |



Dr. P. Harish, Director
Perfect Academy,
Hyderabad

## టెన్నికాయిట్ క్రీడాకారులు పతకాలతో తిరిగి రావాలి


క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా టెన్నికాయిట్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ చూపి పతకాలతో తిరిగి రావాలని క్రీడాదాత, ప్రముఖ న్యాయవాది జి.శ్రీధర్‌రెడ్డి అన్నారు. నగరంలోని రైల్వేస్టేషన్ శుక్రవారం టెన్నికాయిట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను జి.శ్రీధర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు కర్నూలు జిల్లా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండెపోగు చిన్న సుంకన్న, రవితేజ, మహేష్, శేషఫణి, ఉపాధ్యాయులు సురేష్, మల్లయ్య, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అన్నదానం మహాపుణ్యకారం: మేయర్ బి.వై.రామయ్య


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** అన్నదానం మహాపుణ్యకార్యమని నగర మేయర్ బి.వై.రామయ్య అన్నారు. శుక్రవారం నగర పాలక వినాయకుడి మండపం వద్ద వరుసగా మూడోరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మానవ సేవనే మాధవసేవ అని భావించి పేదలకు ధనవంతులు తమకు తోచిన విధంగా సహాయ, సహకారాలు అందించినప్పుడే వారికి దైవ ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, స్టాండింగ్ కమిటీ సభ్యులు విక్రమసింహారెడ్డి, కార్యదర్శి నాగరాజు, సీనియర్ అసిస్టెంట్లు జిఎం.శ్రీకాంత్, రామక్రిష్ణ, ఏఈలు దినేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

## నేడు హ్యాండ్ రైటన్ బైబిల్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** బైబిల్ రీడింగ్ ఛాలెంజ్ గ్రూప్ ఆధ్వర్యంలో బైబిల్‌ను దేశ నలుమూలల నుంచి వస్తున్న 160మంది మహిళలు కేవలం 8గంటల వ్యవధిలో పూర్తిగా చేతివ్రాతతో రాయబోతున్నారని నిర్వాహకురాలు జూలీఫ్రాన్సిస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న నగరంలోని రేమా చర్చిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా హిందీ దివాస్ వేడుకలు



**ఓర్వకల్లు,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివాస్ వేడుకలు ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ తేదీ దేశమంతట హిందూ దివాస్ వేడుకలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని 14వ తేదీ సెలవు ఉండటం వలన ఒకరోజు ముందుగానే జరుపుతున్నామని హిందీ భాష ప్రతి ఒక్క విద్యార్థి బాగా నేర్చుకొని హిందీలో మంచి ప్రావీణ్యం సాధించాలని హిందీ భాషతో దేశమంతటా ఎక్కడికి పోయినా సమస్య రాదని తెలిపారు అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివప్రసాద్ భాస్కర్ వరలక్ష్మి చంద్రశేఖర్ రాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటలను కర్నూలు శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శన

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :**



ఏరువాక కేంద్రం కర్నూలు ప్రధాన శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్ పి సుజాతమ్మ మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో పత్తి కంది పొగాకు పంటల నుశుక్రవారం క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పత్తిలో పచ్చ దోమ ఎక్కువగా ఉందని నివారణకు ఉలాల ఫ్లోనికా మైడ్ అనే మందును ఎకరాకి 60 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవి కిషోర్ హుస్సేనాపురం రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర టెలికాం సలహా కమిటీ సభ్యుల నియామకం




కురువ రమేష్, నూనెపల్లె పెరుమాళ్ళ విజయకుమార్,పొణ్యాం చిట్టిబోయిన శ్రీనివాస్ యాదవ్


బిఎస్ఎన్ఎల్ టెలికం సంస్థకు ఎంపికైన మధుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ బిఎస్ఎన్ఎల్ టెలికాం సంస్థ సలహా కమిటీ సభ్యులుగా పాములపాడు కురువ రమేశ్, శ్రీనివాసయాదవ్, మధు, ఆత్మకూరు గౌస్ లాజం, విజయ్‌కుమార్‌లను నియమించారు. 5మంది సభ్యులను కేంద్ర ప్రభుత్వ టెలి కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ద్వారా నియమించేందుకు సహకరించిన ఎంపీ బైరెడ్డి శబరికి ధన్యవాదాలు తెలిపారు.

# 14,15న విద్యాభారతి గణిత విజ్ఞాన మేళా


విద్యాభారతి గణిత విజ్ఞాన మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యాభారతి ఆధ్వర్యంలో ఈనెల 14,15 తేదీలలో శ్రీశారదా విద్యాపీఠం ఉన్నత పాఠశాల కేంద్రంగా స్థాయి గణిత విజ్ఞాన మేళాను నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీశారదా విద్యాపీఠం పాఠశాలలో విజ్ఞాన మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభారతి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 23వేల పాఠశాలలు నిర్వహిస్తున్నామని శ్రీసరస్వతీ విద్యాపీఠం అనంతపురం సమితి కేంద్రంగా కర్నూలు, కడప, సత్యసాయి, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం జిల్లాలో 60పాఠశాలలు నడపబడుచున్నాయని తెలిపారు. శ్రీశారదా విద్యాపీఠం ఉన్నత పాఠశాల కేంద్రంగా సంస్కృతి మహోత్సవాలు విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి చెన్నకేశవులు, ప్రధానాచార్యులు వెంకటకృష్ణయ్య, కోశాధికారి మూలాల నాగరాజు, ప్రబంధకారిణి సభ్యులు సందీప్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మావాడాలో మా రాజ్యం తీసుకొస్తాం

- దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలపై అధికారులు వివక్షత తగదు
- జైభీమ్ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు


మాట్లాడుతున్న జైభీమ్ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

**ఆదోని, మేజర్ న్యూస్:** మావాడాలో మా రాజ్యం తీసుకొస్తామని, దళిత గిరిజనులకు సంక్షేమ పథకాలపై అధికారులు వివక్షత చూపించకరుండా నేరుగా లబ్ధిదారులకు చేకూర్చేవిధంగా చేయాలని జైభీమ్ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర పర్యటనలో భాగంగా, ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 1న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆగస్టు 19న భారత్ బంద్‌కు పిలుపు ఇవ్వడం మాల సోదరులకు, మాజీ ఎంపి హర్షకుమార్‌లకు సబబు కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిర్లక్ష్యం చేయకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పిఎస్ ఆదోని ఇంచార్జీ మాదాసుల రాజబాబు, మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర, మండల నాయకులు గుమ్మల సుధాకర్, గుమ్మల ఉదయ్ కుమార్, గంధాలం సుందర్ రాజ్, రాజశేఖర్, ప్రభాకర్, రామాంజిని, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# క్రీడలు దేహాదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి..


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** క్రీడలు దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఏపి మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ షమీలు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఫణీంద్రులు పేర్కొన్నారు. శుక్రవారం ఆస్పరిలోని ఎస్‌జిఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్ మండల కో-ఆర్డినేటర్ ఆనంద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలకు సంబంధించి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాత జాషువా ఫౌండేషన్ అధ్యక్షుడు దేవేంద్రయ్య, రామకోటి ఫౌండేషన్ సంజన్న, మాజీ సర్పంచు నాగరాజు విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల ఫిజికల్ డైరెక్టర్స్ రంగస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి,లతీఫ్, విజయ్ కుమార్, రామాంజి, ఆంజి, రాజేశ్వరి, మహేంద్ర,రాము,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు

- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**ఆదోని, మేజర్ న్యూస్ :**

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పోరాట యోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి, దేశానికి తీవ్ర నష్టదాయకమని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.ఎస్.రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం సిఐటీయు కార్యాలయంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఏచూరి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1952లో జన్మించిన ఏచూరి చిన్న వయసులోనే ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో తన పోరుబాటను ప్రారంభించి మరణం వరకు ఎర్రజెండా ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలకపాత్ర పోషించారు. ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శిగా అనతి కాలంలోనే సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులుగా సీపీఎం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, ముక్కన్న, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరారెడ్డి, రామాంజనేయులు, ఉచ్చీరప్ప, పట్టణ, మండల కమిటీ సభ్యులు తిక్కప్ప, నాగేంద్ర, వెంకటేష్, అజీమ్‌ఖాన్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటీయు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 14 సెప్టెంబరు 2024

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

**– జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** గణేష్ నిమజ్జనం ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నిమజ్జనం సందర్బంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. 1,689మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జనం సందర్బంగా నగరంలో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు. అడిషనల్ ఎస్పీ ఒకరు, 11మంది డీఎస్పీలు, 58మంది సీఐలు, 133మంది ఎస్‌ఐలు, 346మంది ఏఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, 642మంది పోలీసు కానిస్టేబుళ్లు, 34మంది మహిళా పోలీసులు, 464మంది హోంగార్డులు, 6సెక్షన్ల ఏఆర్‌సిబ్బంది, 15మంది స్పెషల్ పార్టీ బృందాలు, కర్నూలు జిల్లాతోపాటు అన్నమయ్య, కడప, నంద్యాల జిల్లాల నుంచి మొత్తం 1,689మంది పోలీసులను భారీ సంఖ్యలో మోహరింపజేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ ప్రవర్తించినా, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్, సీసీ కెమెరాల ద్వారా నిమజ్జనాన్ని చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. అసాంఘిక శక్తులు, అల్లరిమూకలపై గట్టి నిఘా ఉంచుతామన్నారు. నిమజ్జనం సందర్బంగా నగరంలో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో " నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు ఆవిష్కరించారు.ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో సెప్టెంబరు 20వ తేదిన కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కళాశాలలో జాబ్ మేళాను ఏర్పాటు చేయనున్నారని, ఇందులో వివిధ రకాలైన 06 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 500 ఖాళీలను భర్తీ చేయనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. సదరు జాబ్ మేళాలో పాల్గొనాలనుకునే యువతి, యువకులు 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు పీజీ చదివిన వారు జాబ్ మేళాలో ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు,అందుకు గాను ముందుగా క్రింద ఇచ్చిన లింకు ద్వారా https://forms.gle/SwB7N2tJFsfa7FZEA సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.అదే విధంగా L&T కంపెనీలో ఉన్న 120 ఖాళీల భర్తీ కొరకు STBC డిగ్రీ కళాశాల, ఎస్పీ కాంప్లెక్స్ దగ్గర సెప్టెంబరు 18వ తేదీన ఉ.10:గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి, ఇంటర్,ఐటిఐ, చదివిన వారు జాబ్ మేళాలో ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు.జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న (కర్నూలు STBC కళాశాల: నాగప్ప 8688030375, సాయి తేజ 8309283980), (కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల : అభిలాష్ 9059524482, కర్ణ 7780478910) నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.కార్యక్రమంలో ఇంఛార్జి డిఆర్ఓ చిరంజీవి, సిపిఓ హిమ ప్రభాకర రాజు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష, ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట బిల్లు సవరణ పై నిరసన

పట్టణంలో ముస్లింలు ర్యాలీ



నిరసన తెలుపుతున్న మైనార్టీలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వక్ఫ్ చట్టానికి ఎలాంటి సవరణ అవసరం లేదని ఉన్న చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని జామియా మజీద్ ప్రెసిడెంట్ ఖాసీం బేగ్, సీబగతుల్లా మౌలానా, యూసుఫ్ మూలాన, అతావుల్లా, వహిద్, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, సీపీఐ రంగన్నలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జామియా మసీదు నుండి సోమప్ప సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ శేష ఫణీ కు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు భూములను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి ఈ చట్టం తేవాలని చూస్తోందన్నారు. ముస్లిం పెద్దలు దానంగా ఇచ్చిన స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా మత పెద్దలు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ భూములు ప్రభుత్వానివి కాదన్నారు. ముస్లిం వ్యతిరేక బిల్లులను పార్లమెంటులో ఆమోదించుకోవాలని చూడడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లుని చట్టం కాకుండా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆయా మసీదుల పెద్దలు ముస్లిం మైనార్టీలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో ఈ నెల 15 వ తేదీ ఆదివారం జరిగే నిమజ్జనానికి సర్వం సిద్ధమని శ్రీగణేష్ మహోత్సవ కేంద్ర సమితి తెలియ జేసింది.శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా సంఘటనా కార్యదర్శి నాగఫణి శాస్త్రి, నగర అధ్యక్షులు మోక్షేశ్వరుడు, కార్యదర్శి రంగస్వామి,గూడా సుబ్రహ్మణ్యం, పెద్దలు సందడి సుధాకర్ ఏర్పాట్లు గురించి వివరించారు.ఉదయం 9 గంటలకు రాంభట్ల దేవాలయం వద్ద ఊరేగింపు ప్రారంభం అవుతుంది. దీనికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు పాల్గొంటారు. మధ్యాహ్నం పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలిలో వారు ప్రసంగించనున్నారు.మధ్యాహ్నం 3గంటలకు నిమజ్జనం ప్రారంభమవుతుంది.నిమజ్జనం సజావుగా సాగేందుకు ఆరు ఘాట్లు 8క్రేన్లు ఉపయోగిస్తున్నామని వారు తెలిపారు.సుమారుగా 500 మంది కార్యకర్తలు నిమజ్జనం పర్యవేక్షిస్తూ త్వరత్వరగా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.భక్తుల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నదని హిందువులందరూ ఈ ఉత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆహ్వాని స్తున్నది.కార్యక్రమంలో సందడి మహేష్, అక్కెం విశ్వనాథ్ పాల్గొన్నారు.




# నిమజ్జనానికి సర్వం సిద్ధం

**– నగర మేయర్ బివై.రామయ్య**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర గణేశులకు ఘన వీడ్కోలు పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని నగర మేయర్ బి.వై.రామయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక వినాయక ఘాట్‌ను మేయర్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ నగరం తర్వాత అత్యంత భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకుంటూ, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే నగరం కర్నూలు అన్నారు. వినాయక చవితి పండుగ అనంతరం తొమ్మిదిరోజులకు నిమజ్జనం నిర్వహించడం నగరంలో ఆనవాయితీ అన్నారు. ఆదివారం నగర గణేశుల నిమజ్జనానికి ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా రూ.40లక్షలతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లలో నీటి సరఫరా, సీసీ కెమెరాలు, రహదారుల్లో విద్యుత్ దీపాలు, మైకులు, షామియానాలు, కంట్రోల్ రూమ్ వంటి ఏర్పాటు చేశామన్నారు. ఇక గణేశుల నిమజ్జనం కోసం 6ఘాట్‌లకు 6క్రేన్‌లు, అదనంగా మరో రెండు క్రేన్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. గజ ఈతగాళ్లు కూడా అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిట్రా సత్యనారాయణమ్మ, విక్రమసింహారెడ్డి, యూనుస్‌బాషా, జుబేర్, సంగాల సుదర్శన్‌రెడ్డి, ఎంహెచ్‌వో విశ్వేశ్వరరెడ్డి, ఏసీపీ రంగస్వామి, డీఈఈ సురేష్, ఏఈలు జనార్ధన్, భాను పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## సిబ్బంది సమస్యల పరిష్కారమే గ్రీవియన్స్ డే లక్ష్యం

**– జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




పోలీసు సిబ్బంది సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల, మేజర్‌న్యూస్ :** పోలీసు సిబ్బంది శాఖపరమైన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రీవియన్స్ డే నిర్వహిస్తు న్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ లలోని ఆయా విభాగాలు పని చేస్తున్న సిబ్బంది జిల్లా ఎస్పీని కలసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి వెంటనే అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. సమస్యల్లో ప్రధానంగా బదిలీలు, పరస్పర బదిలీలు, ఆరోగ్య సమస్యలను జిల్లా ఎస్పీకి సిబ్బంది విన్నవిం చుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తామని పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ విజయ భాస్కర్, ఎస్పీ సిసి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై అగ్రవర్ణాలు దాడి

(మొదటి పేజీ తరువాయి)



గత ఎనిమిది నెలల క్రితం కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ గోవిందమ్మ కుమారుడు ఈరన్న అదే గ్రామానికి చెందిన చాకలి నాగలక్ష్మిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. దీనిపై అప్పట్లో నాగలక్ష్మి కుటుంబీకులు పెద్దకడబూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇరువురు మేజర్లు కావడంతో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ చేసి వివాహం జరిపించారు. అయితే అదే రోజు రాత్రి దళిత కాలనీపై అగ్రవర్ణాలు దాడులు చేసి హంగామా చేశారు. దీనిపై అప్పట్లో కొందరిపై కేసులు కూడా నమోదు చేశారు. అప్పటి నుండి దళిత గోవిందమ్మ కుటుంబం ఊరు వదలి వెళ్లారు. గత రెండు రోజుల క్రితం గోవిందమ్మ తమ స్వగ్రామమైన కల్లుకుంటలోని తన ఇంటికి భయం భయంతో వచ్చి ఎవరికీ కనిపించకుండా ఉంది. అయితే ఈ విషయాన్ని పసిగట్టిన కోడలు నాగలక్ష్మికి చెందిన చాకలి నాగలమ్మ కుటుంబీకులు, మరికొంత మంది కరెంటు సప్లయ్ తీయించి దళిత గోవిందమ్మ ఇంటికి వెళ్లి గ్రామంలోకి రాకూడదని చెప్పాముకదా నీవు ఎందుకు వచ్చావని ఆమెతో గొడవకు దిగి ఏకంగాఇంట్లోఉన్న ఆమెను లాక్కొని వెళ్లి తమ కాలనీలో విద్యుత్ స్థంభానికి కట్టేసి వందలాది మంది గ్రామస్తుల సమక్షంలోనే విచక్షణా రహితంగా పిడిగుద్దులుగుద్ది పట్టుడు కట్టెలతోను కొట్టారు. నీ కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని, మీ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశామని, అయినా గ్రామంలోకి ఎలా వచ్చావని నాగలమ్మ కుటుంబీకులు దళిత గోవిందమ్మను చితకబాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ ఉన్న వారిని తరిమి అపస్మారక స్థితిలో ఉన్న గోవిందమ్మను చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

**దళిత మహిళ గోవిందమ్మ దాడి ఘటనపై కేసు నమోదు..:** కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు. బాధితురాలి కుమారుడు ఈరన్న కులాంతర వివాహం చేసుకున్నారనే కుట్రతో గోవిందమ్మపై చాకలి నాగలమ్మ కుటుంబీకులు, మరికొంత మంది దాడికి పాల్పడినట్లు తెలిపారు. గోవిందమ్మ ఫిర్యాదు మేరకు చాకలి నాగలమ్మ కుటుంబీకులు చాకలి భూలక్ష్మి, చాకలి నర్సమ్మ, చాకలి ఉసేనమ్మ, చాకలి లక్ష్మి, చాకలి రంగమ్మ, చాకలి నాగరాజు, చాకలి ఉసేని, చాకలి రాముడు, చాకలి బీమారాజు, చాకలి గుండమ్మతోపాటు మరి కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.